GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 30-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని నార్సింగి సర్కిల్, మణికొండ డివిజన్ అల్కాపూర్ లో అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పట్టణాభివృద్ధి నిబంధనలను బేఖాతరు చేస్తూ కొందరు భవన యజమానులు నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, వాటిని అడ్డుకోవాల్సిన నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం .. కాలనీలో కొన్ని భవనాలు మంజూరైన అనుమతులకు భిన్నంగా అదనపు అంతస్తులు నిర్మించడం, సెట్‌బ్యాక్‌లు వదలకుండా నిర్మాణాలు చేపట్టడం, పార్కింగ్ స్థలాలను ఆక్రమించడం వంటి ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని, నోటీసులు జారీ చేయడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం

మిగతా 2లో



# చినుకు పడితే చాలు...

- దుర్గానగర్‌లో దుర్భర జీవనం
- వరద నీటితో పాటు మురుగునీరు..
- భరించలేని దుర్గంధం..
- అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ఒక చినుకు పడితే చాలు... మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీ దుర్గంధభరితంగా మారుతోంది. టీజీఆర్ హాస్పిటల్ గల్లీ నుంచి మూడో ఎడమ గల్లీలో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో వరద నీరు నిలిచిపోయి, మురుగునీరు కలిసిపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ రోడ్లు చిన్న చెరువులను తలపిస్తుండగా, దుర్వాసనతో

మిగతా 2లో



## వార్షిక తనిఖీల్లో మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ..!!

7లో

# ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉంది





**వ్యవసాయం బోరు బావుల పైనే ఆధారపడాల్సి వస్తుంది**

**నీటి సమస్య కరెంటు సమస్య రాబోతుంది**

**కరెంటు జీవనంలో భాగమైంది. కరెంట్ కే మొదటి ప్రాధాన్యత**

**పని వాతావరణం కల్పించే బాధ్యత నాది పనిచేసే బాధ్యత మీది**

**బాధ్యతతో పనిచేసేటట్లయితే ఉండండి లేదంటే రాజీనామా చేసి వెళ్లిపోండి**

**లో వోల్టేజి సమస్య పై ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ కి ఫోన్**

**విద్యుత్ శాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు, జూలై 29(క్రైమ్ మిర్రర్):** ఎల్ నినో ప్రభావంతో వాతావరణం లో కీలకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని దీని ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉన్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం బోరుబావుల పైన వ్యవసాయం ఆధారపడి ఉందని ఆ బోరుబావులకు విద్యుత్ సక్రమంగా అందిస్తూ ఎటువంటి సమస్య లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. కరెంట్ అనేది జీవనంలో భాగమైందని కరెంటుకి మొదటి ప్రధానమంత్రి ఇవ్వాలన్నారు.. మునుగోడు నియోజకవర్గాన్ని విద్యుత్ లో రోల్ మోడల్ గా చేయడంలో భాగంగా మొదటగా మండల కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా చేసి, తర్వాత గ్రామాలలోని విద్యుత్ సమస్యల పరిష్కారం, అనంతరం వ్యవసాయ బావుల లైన్స్ ను విడతల వారీగా అభివృద్ధి చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు... మొదటగా అన్ని మండల కేంద్రాలలో గృహాలపై విద్యుత్ తీగలు లేకుండా లైన్స్ షిఫ్ట్ చేసి ఎటువంటి విద్యుత్ సమస్య లేకుండా అంచనాలు రూపొందించాలన్నారు.. పనిచేయాల్సిన బాధ్యత మీదని నిధులు తేవాల్సిన బాధ్యత నేను చూసుకుంటానన్నారు..

**మునుగోడు ఏఈ నరేందర్ ని ఫోన్ లో పరామర్శించిన ఎమ్మెల్యే**

ఇటీవల సిబ్బంది అధికారుల పని ఒత్తిడి, వేధింపుల వల్ల ఇబ్బంది పడుతూ ఆసుపత్రి పాలైన మునుగోడు మండల ఫోన్లో పరామర్శించారు.. డిపార్ట్మెంట్లో ఏం జరుగుతుందో చూసుకోవాల్సిన బాధ్యత పై స్థాయిలో ఉన్న అధికారులపై ఉందని మందలించారు.. నరేందర్ కు ధైర్యం చెబుతూ వెంటనే విధులకు హాజరుకావాలని నేను నీకు భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు...

**లో వోల్టేజి సబ్ స్టేషన్ ల నిర్మాణం పై ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ కి ఫోన్**

వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బోరుబావుల పైన విపరీతమైన ఒత్తిడి ఉండడంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా లోగో సమస్య అధికమవుతుందని అదేవిధంగా నిర్మించాల్సిన మంజూరైన సబ్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సహకరించాలని ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ కి ఫోన్లో వివరించారు.. సీఎండీ కృష్ణ భాస్కర్ మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు... ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ స్టేషన్ల పనితీరుపై చర్చించారు... ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 31 సబ్స్టేషన్లు పనిచేస్తుండగా... కొత్తగా నిర్మించిన 6 సబ్స్టేషన్లు ఉపయోగం లోకి వచ్చాయి.. మరో 3 సబ్ స్టేషన్లు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉండగా..ఇంకో 6 సబ్స్టేషన్లు మంజూరై టెండర్ ప్రాసెస్ లో ఉన్నాయి.. మరో 3 సబ్స్టేషన్లు మంజూరై భూమి కేటాయింపు స్టేజిలో ఉన్నాయి.. వివిధ దశలలో ఉన్న ఈ సబ్ స్టేషన్ లను త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా భద్రతతో కూడిన నాణ్యమైన కరెంటు ని ఇచ్చే విధంగా కరెంట్ అభివృద్ధి పనులు చేయాలన్నారు... ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ. సురేష్, నల్గొండ కన్స్ట్రక్షన్ డిఈ నరసింహ, దేవరకొండ డిఈ బాల్య నాయక్, నల్గొండ డీఈ విద్యాసాగర్, చౌటుప్పల్ డిఇ మల్లికార్జున్, నాంపల్లి మునుగోడు చౌటుప్పల్ ఏడీఈలు, అన్ని మండలాల ఏఈ లతోపాటు

# లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో గురు పౌర్ణమి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల లోని విద్యార్థులు తమ గురువులను పూజించి, సత్కరించి వారి నుండి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాభారతం రచనతో ప్రపంచానికి గురువైన వేద వ్యాసుని పుట్టినరోజు ను గురు పౌర్ణమిగా జరుపుకుంటామని, గురువులను పూజించే సంస్కారం కేవలం భారతదేశంలోనే ఉందని, అలాంటి గురువులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని, సంబరాలు జరిపి, పాఠశాల ప్రాంగాణమంతా కోలాహలం నింపారు.




# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతోంది. అధికారులు ఫిర్యాదులను స్వీకరించడం మినహా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో నిబంధనలు పాటించే వారికంటే వాటిని ఉల్లంఘించే వారికే ప్రోత్సాహం లభిస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది స్థానికులు మరింత తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, అధికారులకు ఆమ్యామ్యాలు అందితే అక్రమ నిర్మాణాలే సక్రమ నిర్మాణాలుగా మారిపోతున్నాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగడం వల్ల కాలనీలో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, అగ్నిప్రమాదాల సమయంలో సహాయక చర్యలకు ఆటంకం వంటి అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం నిర్మాణాలు కొనసాగుతున్న భవనాలపై సమగ్ర విచారణ నిర్వహించి, అనుమతులు, నిర్మాణ ప్రణాళికలు, నిబంధనల అమలును పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం అక్రమ నిర్మాణాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అల్మాపూర్ లో జరుగుతున్న నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## గురు పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్న సింధూ ఆదర్శ్ రెడ్డి దంపతులు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29:** గురు పౌర్ణిమ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అమీన్‌పూర్ డివిజన్ సాయి కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయిబాబాకు పాలాభిషేకం, పుష్పార్చన, హారతి నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. తర్వాత భారతి నగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ, ఓల్డ్ ఎంఐజీ కాలనీల్లో నిర్వహించిన గురు పౌర్ణిమ వేడుకల్లోనూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. గురువుల బోధనలు సమాజానికి మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, మాక్ సొసైటీ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, ఓల్డ్ ఎంఐజీ కాలనీ కమిటీ సభ్యులు అనిత, ప్రసాద్, రాజు, మాజీ కౌన్సిలర్ నాగమణి, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాకేష్, మునీందర్, లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

### సర్పంచ్ రామలింగయ్య



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి అని యసర్పంచ్ అద్దంకి రామలింగయ్య అన్నారు.కొరటికల్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.జలసిరి కార్యక్రమం ద్వారా పంట పొలాల్లో పంట కుంటలు,ఉరిలో ఊట కుంటలు ఇంటి వద్ద ఇంకుడు గుంతలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వినియోగించుకోవాలి అని సూచించారు.ఉప సర్పంచ్ మందుల అంజయ్య, ఏపీఓ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ ఏం శ్రీనయ్య,,గ్రామ వైద్యాధికారి ఆయేష,సెక్రెటరీ శ్రీనివాస్,అంగన్వాడి టీచర్లు,ఆశావర్కర్లు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ చక్ర 91వ మహాయాగంలో ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో అత్యంత వైభవోపేతంగా కొనసాగుతున్న శ్రీకృష్ణ చక్ర 91వ మహాయాగం మూడో రోజు బుధవారం కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వారి సతీమణి మాధవి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాలకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు నిర్వాహకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, యాగ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం యజ్ఞాశీర్వాదాలు స్వీకరించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుభిక్షంతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబంలో శాంతి, ఆనందం, ఆర్థికాభివృద్ధి నెలకొనాలని వారు ఆకాంక్షించారు. గత పది రోజులుగా కొనసాగుతున్న ఈ మహాయాగంలో ప్రతిరోజూ వేదపారాయణాలు, మహాహోమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. కల్వకుర్తితో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని యాగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యాగశాల ప్రాంగణం భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ఇటువంటి మహాయాగాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంలో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాడూరులో నూతన తహసీల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన

### వెంటనే ప్రతిపాదనలు వెంటనే పంపించాలని కలెక్టర్ ఆదేశం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 644లో ఉన్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిని సందర్శించి, కార్యాలయ నిర్మాణానికి అనుకూలత, రవాణా సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పరిపాలనా సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాడూర్ మండల ప్రజలకు అన్ని రెవెన్యూ సేవలు ఒకేచోట, సౌకర్యవంతమైన వాతావరణంలో అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.దకార్యాలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలానికి సంబంధించిన భూ వివరాలు, సాంకేతిక అంశాలు, అవసరమైన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే ఉన్నతాధికారులకు పంపించాలని, నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అమలుపై తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్నికల జాబితాల డిజిటలైజేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తయిందని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. సంబంధిత రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రక్రియకు సంబంధించిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం తాడూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలు ఎక్కడా నిలిచిపోకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడూరు తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో ఘనంగా గురు పూజోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29(క్రైమ్ మిర్రర్):** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గురు పూజోత్సవాన్ని గ్రీన్ గ్రోవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు పుష్పగుచ్ఛాలు అందించి, పాదాభివందనం చేసి, వారి ఆశీస్సులు పొందారు. పాఠశాల విద్యార్థులు గురువుల గొప్పతనం, గురు–శిష్య సంబంధం, భారతీయ సంస్కృతిలో గురువు స్థానం గురించి ప్రసంగాలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి మాట్లాడుతూ, “తల్లిదండ్రుల తరువాత జీవితానికి సరైన దిశను చూపించే వారు గురువులు. గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత. విద్యతో పాటు మంచి విలువలను నేర్పించే గురువుల సేవలు అమూల్యమైనవి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాదుపల్లి లక్ష్మి , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే విద్యార్థులకు గట్టి పునాది వేయాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**ఎస్‌సీఆర్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ**

**శిక్షణా తరగతులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాథమిక విద్యే బలమైన పునాదని, ఆ దశలో అందించే బోధన నాణ్యతే వారి ఉన్నత విద్యతో పాటు జీవిత విజయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, చదవడం,రాయడంలెక్కించడం వంటి ప్రాథమిక నైపుణ్యాల్లో సంపూర్ణ ప్రావీణ్యం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని డిఇఓ తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపులో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారు చూపే అంకితభావమే విద్యార్థుల అభ్యాస ఫలితాలను నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి హైదరాబాద్ (ఎస్‌సీఆర్టీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో నాణ్యమైన విద్యా ప్రమాణాల అమలు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో అభ్యాస సామర్థ్యాల పెంపు, విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలు, నిరంతర మూల్యాంకనం, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ వంటి అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడి శిక్షణలో బోధిస్తున్న అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో అమలు చేయాల్సిన ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరిచే కార్యాచరణ, ప్రతి విద్యార్థిని అభ్యాసంలో భాగస్వామిని చేసే విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ..., ప్రాథమిక విద్యార్థుల్లో చిన్న వయస్సులోనే మంచి అభ్యాస అలవాట్లు పెంపొందితే వారి భవిష్యత్ విద్యాభ్యాసం మరింత సులభంగా సాగుతుందని తెలిపారు. ముఖ్యంగా చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైన చోట వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. ఒక విద్యార్థి కూడా అభ్యాసంలో వెనుకబడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.దవిద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో ప్రతిరోజూ పఠన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నారుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందితే భాషా నైపుణ్యాలు, పదసంపద, భావవ్యక్తీకరణ, అర్థగ్రహణ సామర్థ్యం పెరుగుతాయని, తద్వారా అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పాఠ్యపుస్తకాలతో పాటు అదనపు పఠన సామగ్రిని కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి తరగతి గదిని విద్యార్థులు ఆనందంగా నేర్చుకునే అభ్యాస కేంద్రంగా తీర్చిదిద్దాలని డీఈఓ తెలిపారు. కేవలం ఉపన్యాస పద్ధతిలో కాకుండా కార్యకలాపాల ఆధారిత బోధన, కథలు, పాటలు, ఆటలు, చిత్రాలు, బొమ్మలు, బోధనా-అభ్యాస సామగ్రి (టీ.ఎల్.ఎం.) వినియోగం ద్వారా బోధనను ఆసక్తికరంగా మార్చాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా పాల్గొని నేర్చుకునే అవకాశాలు కల్పిస్తే అభ్యాస ఫలితాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. ఎస్‌సీఆర్టీ రూపొందించిన శిక్షణా మాడ్యూళ్లను ప్రతి ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న బోధనా పద్ధతులను రోజువారీ బోధనలో వినియోగిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తిచేసేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అదనపు బోధన, ప్రత్యేక తరగతులు, వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించాలని డీఈఓ సూచించారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యాస నైపుణ్యాలను తప్పనిసరిగా సాధించేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని డీఈఓ చేప్పారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యాస ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో ఆచరణలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# శ్రీకృష్ణ కాలచక్రం మహా యజ్ఞానికి సీఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** శ్రీకృష్ణ కాలచక్రం మహా యజ్ఞ హోమ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీచని బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వాస శేఖర్, మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఆఫీసర్ గుగ్గిళ్ల శంకర్ లు కలిసి బుధవారం తిరుపతి రెడ్డి ని కలిసి శ్రీకృష్ణ కాలచక్రం మహా యజ్ఞ హోమ కార్యక్రమం, శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం విశిష్టతను వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందించాలని వారు కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన తిరుపతి రెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించినట్లు నిర్వాహకులు తెలిపారు.






# పలివెల జెడ్పీ హైస్కూల్‌లో అలరించిన 'కథక్' నృత్య ప్రదర్శన

**మునుగోడు క్రైమ్ మిర్రర్ జూలై 29 :** పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో స్పిక్ మెకే తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కథక్' నృత్య వర్క్‌షాప్ మరియు ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి సుమన్ రంగ్త పాల్గొని మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, జానపద కళలు, యోగా మరియు ధ్యానం వంటి సాంస్కృతిక అంశాలపై యువతలో అవగాహన పెంచేందుకు 'స్పిక్ మెకే' ఒక స్వచ్ఛంద ఉద్యమంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఆమె విద్యార్థులకు కథక్ నృత్య భంగిమలను స్వయంగా చేసి చూపిస్తూ, భారతీయ సంస్కృతి యొక్క విశిష్టతను, ఔన్నత్యాన్ని వివరించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పెరీక నర్సయ్య,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి ..మునుగోడులో శాకాంబరీ దేవిగా అమ్మవారు దర్శనం

**శివాలయంలో గురు పౌర్ణమి వేడుకలు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై శోభన్ బాబు**

**మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ దంపతులు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ జులై 29 :** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు వేకువ జామునుండే పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.శాకాంబరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.మునుగోడు ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఎస్సై శోభన్ బాబు ను సర్పంచ్ దంపతులు,అర్చకులు సన్మానించారు.ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్యబృందం అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు..పాల్వాయి చెన్నారెడ్డి,మిరియాల శ్రీనివాస్,మాదగోని బిక్షం గౌడ్,తంగెళ్ళ బిక్షం,పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్ల వెంకటేశం, ఈద శరత్ బాబు,మహేష్, శ్రవణ్,గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామసభల నిధులు కార్యదర్శులకు చెల్లించాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలో నిర్వహించిన గ్రామసభల ఖర్చుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి డిమాండ్ చేశారు.?మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కింద గ్రామసభల నిర్వహణకు పంచాయతీకి రూ,10,000 చొప్పున మొత్తం రూ,2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులను ఒక మండల స్థాయి అధికారి తన వద్దే ఉంచుకుని, కార్యదర్శులకు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఒకవైపు వేతనాల ఆలస్యం, సొంత ఖర్చులతో సతమతమవుతున్న కార్యదర్శులను అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి జిల్లా పంచాయతీ అధికారి మరియు కలెక్టర్ వెంటనే ఆ నిధులు కార్యదర్శులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై సీతా పాండు**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపూర్ ఎస్సై సీతా పాండు సూచించారు. గ్రామాల పరిధిలోని నది నీటి ప్రవాహంలోకి ప్రజలు వెళ్లవద్దన్నారు. పాతబడిన ఇళ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వేరొక చోట వర్షాలు తగ్గేంతవరకు నివాసం ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులు మినహా అవసరం లేకుండా బయటకు వెళ్ళవద్దని సూచించారు. రైతులు వ్యవసాయ పొలాల వద్ద వర్షానికి తడిసిన విద్యుత్ మోటార్లను తాకవద్దని కోరారు. మెరుపులు సంభవిస్తున్న సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద లేదా తెగిపోయిన విద్యుత్ తీగల సమీపంలో నిలబడవద్దని ఎస్సై సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లోకి వెళ్లేందుకు లేదా రోడ్లపై ప్రవహిస్తున్న వాగులను దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. నీరు నిలిచిన రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు వాహన వేగాన్ని తగ్గించి అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. యువత తమ వాహనాలతో రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కాలువలు, చెరువులు,వాగులు, వరద నీటి ప్రాంతాల వద్దకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాతావరణ శాఖ,జిల్లా యంత్రాంగం,పోలి శాఖ జారీ చేసే సూచనలు,హెచ్చరికలను తప్పనిసరి పాటించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి లేదా సహాయం అవసరమైన సందర్భంలో వెంటనే పోలీస్ స్టేషన్ కు, అత్యవసర సేవా విభాగానికి,గ్రామస్థాయి అధికారుల దృష్టికి తీసుకువస్తే తమ వంతుగా సహకరిస్తామన్నారు.

## కాసాల రైతు వేదికలో న్యాయ అవగాహన కార్యక్రమం

- నాల్సా జాగృతి పథకంపై అవగాహన
- ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోవాలి
- లోక్ అదాలత్ ద్వారా వివాదాలకు పరిష్కారం
- నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు
- చట్టబద్ధ హక్కులపై ప్రజలకు సూచనలు
- రైతు వేదికలో న్యాయ చైతన్య కార్యక్రమం
- మహిళలు, రైతులకు న్యాయ అవగాహన
- మధ్యవర్తిత్వ సేవల ప్రాధాన్యంపై వివరాలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 29:** హత్నూర మండలం కాసాల రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నాల్సా జాగృతి పథకం, ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వ సేవలు, లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలు తమ చట్టబద్ధ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం, వ్యవసాయ శాఖ



సూచనలతో ఆధునిక సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షపండుగా మారిన విద్యార్థుల స్కాలర్షిప్

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ కళాశాల స్వాగత సభల్లో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందని ద్రాక్షపండుగా మారిపోయాయని, వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు సక్రమంగా నడవకపోవడంతో విద్యార్థులు మండల కేంద్రాలకు, కళాశాలలకు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న



స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యార్థుల కళాశాల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తరపున విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యా హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పోలేపల్లి మల్లేష్ ,సురివి అరవింద్,రేణుక ,నికిత,.మహాలక్ష్మి, అక్షయ శ్రీజ ,లావణ్య, శివాని ,మణికంఠ ,నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు

## జలసిరి.. ప్రతి బొట్టు విలువైనది: ఎంపిడిఓ వెంకటేశ్వర్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** నీటిని వృథా చేయకుండా ప్రతి బొట్టునూ పొదుపుగా వాడుకోవాలని, "జలసిరి.. ప్రతి బొట్టు విలువైనది" అనే నినాదంతో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునుగోడు ఎంపిడిఓ పి వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మునుగోడులో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన నీటి సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం, వర్షపు నీటి నిల్వ పద్ధతుల ద్వారా భూగర్భ




జలాలను పెంపొందించుకోవచ్చని ఆయన సూచించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు,ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇంకుడు గుంటలు, సామూహిక ఇంకుడు గుంటలు, బోర్ వెల్ రీఛార్జీ నిర్మాణాలపై అవగాహన కల్పించారు..ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు వినియోగించుకోవాలి అన్నారు.

# అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ వాల్ పోస్టర్ ఘనంగా ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, జూలై 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ , మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగస్టు 7, 2026న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత, విద్యా మరియు ఉపాధి అవకాశాల్లో సమానత్వం సాధించేందుకు ఈ మహాసభ ఒక చారిత్రాత్మక వేదికగా నిలవనుందని అన్నారు. దేశంలోని బీసీల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ మహాసభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం, స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయడం, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయడం, సామాజికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించడం వంటి కీలక అంశాలపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చ జరగనుందని తెలిపారు. అదేవిధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి బీసీ ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన, మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు ఈ మహాసభలో పాల్గొని బీసీ హక్కుల సాధనకు ఒకే వేదికపై తమ గళాన్ని వినిపించనున్నారని తెలిపారు. బీసీ సమాజం రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే ప్రతి బీసీ కుటుంబం ఈ మహాసభకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల ఐక్యతే వారి బలమని, ఐక్యంగా ఉద్యమిస్తేనే రాజ్యాంగబద్ధమైన హక్కులు పూర్తిస్థాయిలో సాధించగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 7న బెంగళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని బీసీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు మరియు బీసీ బంధువులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, గుజ్జఉపసర్పంచ్ ఎలిజాల శీను మహిళా సంఘం అధ్యక్షురాలు చెరకు సత్తమ్మ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూసరి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం, బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, నారాయణపూర్ వార్డు సభ్యులు పందుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి, బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కుమ్మరి సంఘం అధ్యక్షులు, సిల్వేరు సైదులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మారగొని శంకర్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు విడం సాయి,అఖిలభారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్వి లింగస్వామి, బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్తబాను, మాజీ వార్డు సభ్యులు శంకర్, బీసీ యూత్ నాయకులు రాజు, మధుసూదనా చారి, గణేష్, లింగస్వామి, యశ్వంత్, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య నిర్మలాచల రాజయోగ ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు

### నిర్మలానంద మోతే బాల బ్రహ్మాచార్యుల సేవలను స్మరించిన భక్తులు

**వనపర్తి జులై 29 క్రైమ్ మిర్రర్:** గురుపౌర్ణమి సందర్భంగా నిత్య నిర్మలాచల రాజయోగ ఆశ్రమంలో గురుపూజోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆశ్రమంలోని అచల పీఠం వద్ద కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి విశేష ఆరాధనలు చేశారు. అనంతరం అచల పీఠం వ్యవస్థాపకులు, బ్రహ్మజ్ఞాని శ్రీ నిర్మలానంద మోతే బాల బ్రహ్మోర్యుల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురువుల ఆధ్యాత్మిక సేవలను భక్తులకు వివరిస్తూ, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి తత్వాన్ని, కాలజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అనేక ప్రాంతాలను ఆధ్యాత్మిక చైతన్య కేంద్రాలుగా తీర్చిదిద్దిన మహనీయులుగా నిర్మలానంద మోతే బాల బ్రహ్మాచార్యులను స్మరించారు. గురుపూజోత్సవంలో భాగంగా, హనుమాన్ దేవాలయం,అయ్యప్ప స్వామి దేవాలయం, షిరిడి సాయిబాబా దేవాలయాలం, చౌడేశ్వరి దేవి ఆలయం వరకు భక్తులు భక్తి గీతాలు, నామస్మరణలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సభలో బ్రహ్మంగారి చరిత్ర, ఆయన బోధనలు, అలాగే నిర్మలానంద మోతే బాల బ్రహ్మోర్యుల సేవలను భక్తులకు వివరించారు. రాయలసీమ ప్రాంతంలోని అనేక గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా బ్రహ్మంగారి తత్వాన్ని ప్రచారం చేసి వేలాది మందిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించిన మహోన్నత గురువుగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి కీర్తనలు, నామసంకీర్తనలతో ఆశ్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్. వైస్ చైర్మన్. సుమిత్ర. కౌన్సిలర్లు. శివసాయి . కృష్ణ. జమ్మలమ్మ. వారిని ఆశ్రమ నిర్వాహకులు మోతే రాములతో పాటు కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ గురుపూజోత్సవ మహోత్సవంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, సేవాదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందారు.





## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానంలో పాల్గొన్న అనుషా మహేష్ యాదవ్...

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :**గురుపౌర్ణమి సందర్భంగా మియాపూర్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్ ఫేజ్-1లో నిర్వహించిన ప్రత్యేక గురుపూజ మరియు అన్నదాన కార్యక్రమంలో హఫీజ్‌పేట్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీమతి బోయిని అనుషా మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుపౌర్ణమి ఆధ్యాత్మిక విలువలను, గురువుల గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “అన్నదానం మహాదానం, గురుభక్తి మహోన్నతమైన సంస్కృతి” అని ఆమె అన్నారు. అనంతరం మియాపూర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రవీణ్, పారునంది నాగులు, హరి, సుధీర్, శ్రీనివాస్ యాదవ్, రామారావు, మృదుల, నాయకులు శ్రీధర్ రావు, రవి గౌడ్, జగన్ తదితరులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన జిహెచ్ఎంసి ఐఎన్టియుసి బోనాల వేడుకలు...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఐఎన్టియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి ఐఎన్టియుసి అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఐఎన్టియుసి అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డి, టిజిఎంఎఫ్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, డిసి ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్, కార్మిక సంఘం నాయకుడు అజారుద్దీన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి, పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఏటా ఇదే ఉత్సాహంతో జరుపుకుంటామని ఆదిల్ షరీఫ్ తెలిపారు.





## మా విలేజ్ భోజనం రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్‌పల్లి పట్టణంలో రాజశేఖర్, అక్షయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా విలేజ్ భోజనం రెస్టారెంట్" ను బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, ఇటువంటి వ్యాపార సంస్థలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు రాజశేఖర్, అక్షయ్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, మోహన్, ఐజాజ్, ప్రకాష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మోకిలా, గోపులారం గ్రామాల్లో ఎస్ ఆర్ ఐ ప్రక్రియను పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ బొల్లారం వెంకటరెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండలంలోని మోకిలా, గోపులారం గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఆర్ ఐ ప్రక్రియను బుధవారం శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని బీఎల్‌ఓలు బీఎల్‌ఏలు తో మాట్లాడి నమోదు ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో 100 శాతం ఎస్ ఆర్ ఐ ప్రక్రియ పూర్తయ్యేలా కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు, సర్పంచులు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వార్షిక తనిఖీల్లో మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ..!!

- పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష
- ఫిర్యాదుల ఆన్‌లైన్ నమోదుపై ఆదేశాలు
- ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలి : ఎస్పీ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ బుధవారం మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు అందుతున్న సేవలు, నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసింగ్‌లో నాణ్యత పెంచడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు కీలక సూచనలు చేశారు. తనిఖీల ప్రారంభంలో ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, ఆయుధాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల స్థితిగతులు, వాటి పరిష్కార ప్రక్రియ, కోర్టు కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా, మర్యాదపూర్వకంగా స్వాగతించాలని సూచించారు. బాధితుల సమస్యలను పూర్తిగా విని, ప్రతి ఫిర్యాదును ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు భయపడకుండా, నమ్మకంతో తమ సమస్యలను చెప్పుకునే వాతావరణం కల్పించడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ, దర్యాప్తు అధికారులు ప్రతి కేసును నాణ్యతతో విచారిస్తూ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా ఉన్నతాధికారులకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, ఆస్తుల రిజిస్టర్లు, ఇతర పరిపాలనా రికార్డులను పరిశీలించిన ఎస్పీ, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి వివరాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్థులపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, ప్రజల నుంచి వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సేవ చేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్పీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పించి, వారి సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెంపొందేలా ప్రతి పోలీసు ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీల్లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వార్షిక తనిఖీల ద్వారా పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా పోలీస్ శాఖ పేర్కొంది.

# అధికారులపై దౌర్జన్యాలా?

- క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌పై బీఆర్ఎస్ నేతల దుర్మార్గం
- బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం: వోడ్నాల శ్రీనివాస్
- కలెక్టర్, సీపీ విచారణ కమిటీ వేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రామకృష్ణాపూర్ జూలై 29 (క్రైమ్ మిర్రర్):** నిరంతరం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌పై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో అసభ్యకర పదజాలంతో దూషించి దౌర్జన్యానికి దిగడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ 1వ వార్డులోని డ్రైనేజీలు, రోడ్లు, శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించేందుకు వెళ్లారని తెలిపారు. వార్డు కౌన్సిలర్ సాంబయ్య సమక్షంలో కమిషనర్ పరిస్థితులను పర్యవేక్షిస్తుండగా.. మున్సిపల్ చైర్మన్ భర్త రాజా రమేష్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త రామిడి కుమార్, ఆయన కుమారుడు లక్ష్మీకాంత్ మరికొందరితో కలిసి వచ్చి కమిషనర్‌ను అసభ్యకర పదజాలంతో తిడుతూ దౌర్జన్యానికి దిగారని ఆరోపించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యాన్ని సిగ్గుపరిచేలా ఉందన్నారు. గతంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రశాంత



వాతావరణంలో ఉండేదని, ఏనాడైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఈ గడ్డపై అడుగుపెట్టారో నాటి నుంచి గుండాయిజాన్ని ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ నాయకులను గుండాలుగా మార్చారని తీవ్రంగా విమర్శించారు. గతంలోనూ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో మంత్రి, ఎంపీ వాహనాలపై రాళ్లతో దాడి చేసిన ఘటనలను గుర్తుచేస్తూ, ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ అధికారులపైన దాడులకు తెగబడటం పద్ధతి కాదన్నారు. అధికారులను బెదిరించి పనులు చేయించుకోవాలనుకోవడం సాధ్యపడదని హెచ్చరించారు. కమిషనర్‌పై దౌర్జన్యానికి దిగిన వారు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా స్పందించి ప్రత్యేక ఎంక్వైరీ కమిషన్ వేసి ఘటనపై పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అధికారుల విధుల నిర్వహణకు భంగం కలిగిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చినుకు పడితే చాలు...

ప్రజలు ఇళ్లలో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. గల్లీలో మురుగునీరు నిల్వ ఉండటంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాలన్నా మురుగునీటిలోనే నడవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఇళ్ల ముందు వరకూ మురుగునీరు చేరడంతో దోమల బెడద పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. ఈ సమస్య కొత్తది కాదని, ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని చెబుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, వర్షపు నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడం, కాలువల పూడిక తొలగించకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడుతోందని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను ఇప్పటికే పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపలేదని కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు స్వీకరించడం తప్ప, క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శిస్తున్నారు. వర్షాకాలం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత విషమించే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు కాలనీలో పర్యటించి, నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. "పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు అందకపోవడం బాధాకరం. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఈ



సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు అత్యవసరంగా పరిగణించి తక్షణమే పరిష్కారం చూపాలి" అని దుర్గానగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో గురుపూర్ణిమ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గాయత్రీ యజ్ఞం, మాణిక్యేశ్వరి మాత పాదపూజను వైదిక మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. సాయంత్రం నిర్వహించిన అమ్మవారి తొట్టెల ఉత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భజనలు, ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో గురుపూర్ణిమ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హెచ్ఐవి నియంత్రణకు సమష్టి కార్యాచరణ

### డిసెంబర్ నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలి.. స్క్రీనింగ్ సేవలు విస్తరించాలి

### జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 29 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్, జిల్లా ఎయిడ్స్ కోఆర్డినేటర్ నీలిమతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. హెచ్ఐవి నియంత్రణకు చేపడుతున్న చర్యలను మరింత పటిష్టం చేయడంతో పాటు జిల్లాలో స్క్రీనింగ్ సేవలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. బహుళ రంగాల కార్యాచరణ వ్యూహంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబర్--2026 నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చికిత్స పొందని హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన



బహిరంగ ప్రదేశాల్లో స్వీయ ప్రమాద అంచనా (సెల్ఫ్ రిస్క్ అసెస్‌మెంట్) క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసి ప్రజలను స్వచ్ఛందంగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్మికులు, అధిక ప్రమాద వర్గాలకు చెందిన కార్మికుల కోసం ప్రత్యేక ఆరోగ్య, హెచ్ఐవి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. హెచ్ఐవి బాధితుల సామాజిక భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన లబ్ధిదారులు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసీటీసీ కౌన్సిలర్లు, లింక్ ఆర్ట్ సెంటర్ సిబ్బంది, హెచ్ఐవి పాజిటివ్ నెట్‌వర్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదాపూర్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సైబరాబాద్ సీపీ ఎం.రమేష్...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ బుధవారం మాదాపూర్ లా అండ్ ఆర్డర్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించి పనితీరును సమీక్షించారు. స్టేషన్లలోని మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కార వేగంపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (టీ టీ ఐ )ను సందర్శించిన సీపీ, సిబ్బందికి అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రజా సేవా దృక్పథం ఉండాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో వాహనదారులతో సంయమనంతో, మర్యాదగా వ్యవహరించాలని, చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూనే ప్రజల గౌరవాన్ని కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, ట్రాఫిక్--× డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రవాస్ అభియాన్ లో భారతీయ జనతా పార్టీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గుల్-57 బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సర్ ప్రవాస్ అభియాన్ లో భాగంగా రచ్చ లక్ష్మణ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి నాదర్గుల్, గుర్రం గూడా, అల్మాస్గూడ



రాజీవ్ గృహకల్ప పలు కాలనీలలోని ఓటర్లను కలుస్తూ ఎన్యుమరేషన్ ఫారాల పై అవగాహన కల్పించి పూర్తి వివరాలు జతపరచి సంబంధిత బిఎల్ఓ లకు తిరిగి అందజేయాలని తెలియజేశారు. ప్రతి కార్యకర్త ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేస్తూ, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శిలు దడిగా శంకర్(మాజీ కార్పొరేటర్), యేల్చల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు శశివర్ధన్ రెడ్డి, తిరుపతి సంతోష్, డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాంబాబు, మరియు నాయకులు లక్ష్మీనరసింహా రెడ్డి, రాజేష్, నాగేష్, జంగయ్య, మరియు శక్తి కేంద్ర ఇన్చార్జులు, దీూా-2లు, పాల్గొన్నారు.